

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 46 | ఆదివారం 24, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

### వాళ్లే అదృష్టవంతులు.. నా వరకు నేను ఆహార నియమాలు

# పాటిస్తాను

- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ఆహారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటన
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించామని వెల్లడి
- నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు, పచ్చదనం పెరిగాయని వివరణ
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి క్యాలెండర్ విడుదల చేశామని స్పష్టం



మే 23 : "ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే

2 లో



### మోదీతో మార్కో రూబియో

# కీలక చర్చలు

### అమెరికా రావాలని ఆహ్వానం

- నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో
- భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ
- యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం

2 లో

మే 23 : నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. వాణిజ్య, భద్రత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. ఈ

### మహానాడు పండుగలా జరపాలి.. అందరం కలిసికట్టుగా

# పనిచేయాలి

- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం



మే 23 : తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపు నిచ్చారు. హైబ్రిడ్ విధానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875

2 లో

# రాజమండ్రిలో పవన్ టూర్

- పుష్కర్ ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించనున్న పవన్ కల్యాణ్



మే 23 : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. రేపు సాయంత్రం ఆయన రాజమహేంద్రవరానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు. సోమవారం ఉదయం పుష్కర్ ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో, ఈ

మిగతా 2వ పేజీలో :

### భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల

# పాత్ర కీలకం



- చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన
- సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష

2 లో

### తమిళనాడులో పదేళ్ల బాలిక హత్య.. సీఎం విజయ్

# రియాక్షన్ ఇదే..!

- కోయంబత్తూర్‌లో ఘటన
- కిరాణా సామాన్లకు వెళ్లిన చిన్నారి కిడ్నాప్, హత్య
- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- కొత్త ప్రభుత్వంపై డీఎంకే విమర్శలు
- నేరుగా పర్యవేక్షిస్తున్న రాష్ట్ర డీజీపీ



2 లో

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# మిట్స్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్తీక్ బి.కి డాక్టరేట్

## - అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి



కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న కార్తీక్.బికు తమిళనాడు రాష్ట్రం,పాండిచేరి యూనివర్సిటీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యకాంతి పూర్తిగా అందని పరిస్థితుల్లో కూడా సౌర ప్యానెల్ నుండి ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి పొందేందుకు ఉపయోగించే వివిధ అమరిక పద్ధతులపై పరిశోధన (డిఫరెంట్ సోలార్ పీవీ అరే రికాన్ఫిగురేషన్ టాపలోజిస్ టు మాక్సిమైజ్ పవర్ ఎక్స్‌ట్రాక్షన్ అండర్ డిఫరెంట్ పార్టిల్ షాడింగ్ కండిషన్స్) అనే అంశంపై పాండిచేరి యూనివర్సిటీ,ఎలక్ట్రికల్ విభాగం నందు ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ ఎమ్.సుధాకరన్ పర్యవేక్షణలో చేసిన పరిశోధననుగాను డాక్టరేట్ అందించినట్లు ఆయన అన్నారు.డాక్టరేట్ పొందిన కార్తీక్.బిని మిట్స్ ఫౌండర్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ మనవాళన్,గుణశేఖరన్ మరియు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# క్రమశిక్షణతో చదివితే విజయాలు సొంతం

## - ఆర్డిఓ చిన్నయ్య

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ప్రతి విద్యార్థి అంకిత భావం, క్రమశిక్షణతో చదివితే విజయాలను సొంతం చేసుకోవచ్చని పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య అన్నారు. శనివారం డా. బిఆర్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శెలవులను వృధా చేయకుండా చక్కగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవడం హర్షణీయమన్నారు. అలాగే సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులకు అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రానించి తమ కళలను సాకారం చేసేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. తహసీల్దార్ మోహన్ కృష్ణ, ఎస్సై తిరుపాల్ నాయక్, సేవా సమితి ఛైర్మన్ బిందెల రామాంజీ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని, సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. క్రమశిక్షణ, పరిశుభ్రత, నిజాయితీ, నిరంతరం శ్రమించి చదవడం, తల్లిదండ్రులను గౌరవించడం, ఉపాధ్యాయుల పట్ల విధేయత కలిగి




ఉండడం.. ఇవన్నీ విద్యార్థులకు అముల్యమైన ముత్యాలతో సమానమన్నారు. అలాగే రాజ్యాంగంలో సమానత్వ హక్కు మొట్టమొదటి హక్కు కని, ఎవరైతే బాగా చదివి రానిస్తారో అన్ని రకాల హక్కులను సంతృప్తిగా అనుభవిస్తారని వెల్లడించారు. దేశం పట్ల బాధ్యత కలిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సేవా సమితి సభ్యులు పుల్లయ్య, రఘురాముడు, ఈశ్వరయ్య, నాగేంద్ర, భరత్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పండుగ మహానాడును జయప్రదం చేయండి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి పిలుపు




మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు నెల్లూరు జిల్లా ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో జరిగే పసుపు పండగ మహానాడును జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది మే మాసంలో మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది నెల్లూరు జిల్లా పసుపు పండుగకు వేదిక అయిందన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రతి నియోజకవర్గంలో మహానాడును నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.తద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన పది సూత్రాలలో ఇంధన పొదుపును పాటించినట్లు అవుతుందన్నారు. అదేవిధంగా మహానాడుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్,మంత్రులు అతిరథ మహారథులు హాజరవుతారని,కావున మదనపల్లి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మహానాడును,అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జరిగే మహానాడు కార్యక్రమాలని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

# రైతులకు ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి

## వైయస్సార్సీపి నాయకులు సిగమాల సతీష్ రెడ్డి




రైల్వే కోడూరు ( ప్రజాసీమ ): కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలైనా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేదని పంటల కోసం రైతులు అప్పులు చేసి వడ్డీలు కట్టలేని పరిస్థితని ఇప్పుడు అన్ని ధరలతో పాటు విడతల వారీగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం తో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ప్రభుత్వం రైతులకు ఇప్పటికైనా ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు సిగమాల సతీష్ రెడ్డి( రామచంద్ర రెడ్డి )ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోరాటాల ద్వారానే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

## - వ్యవసాయ కార్మిక సంఘం





కలకడ (ప్రజా సీమ):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని, ఉపాధి పనుల్లో అమలు చేస్తున్న రెండు పూటల పని విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.అలాగే ఫేస్ యాప్ (పేస్ యాప్) విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం కలకడ మండలం బాటవారిపల్లి సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న జి-రామ్ (+-=ూవీ) విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న సమయంలో ఉపాధి హామీ పథకం వేలాది నిరుపేద కుటుంబాలకు ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అయితే కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి వేల కోట్ల రూపాయల కోత విధించడం వల్ల గ్రామీణ కూలీల జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి పనుల్లో అమలు చేస్తున్న రెండు పూటల ఫేస్ యాప్ విధానం కారణంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల హాజరు నమోదు కాక వేతనాలు నిలిచిపోతున్నాయని ఆరోపించారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, గుడారాలు, మెడికల్ కిట్లు వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని పేర్కొన్నారు. ప్రభుత్వం పలుగు, పార, తట్టలు వంటి పనిముట్లను కూడా సరఫరా చేయాలని కోరారు.అలాగే పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు అమర్‌నాథ్ కుమార్, ఓబులేసు, రామలింగయ్య, కళావతి, చిన్న రెడ్డప్ప, యశోదమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల ప్రమేయంతో కనుమరుగవుతున్న చేతివృత్తులు

## - విశ్వకర్మ వృత్తిదారులపై తీవ్రప్రభావం
## - ఉపాధి లేక చిన్నాభిన్నమవుతున్న వృత్తి కార్మికులు
## - విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి ఆవేదన





మదనపల్లె (ప్రజా సీమ) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ జపం చేస్తుండటం వల్ల దేశంలో సాంప్ర దాయ చేతివృత్తులు పూర్తిగా కనుమరుగవుతున్నాయని విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,స్వర్ణకారుల సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా విశ్వకర్మ వృత్తిదారుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి,ఆర్థికంగా విచ్ఛిన్నమై వీధిన పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ చేతివృత్తిదారుల దయనీయ స్థితిని ప్రభుత్వాలు గుర్తించకపోవడం అత్యంత బాధాకరమన్నారు.ఆధునిక కార్పొరేట్ శక్తుల ప్రాబల్యం వల్ల తరతరాలుగా నమ్ముకున్న వృత్తులు ముందుకు సాగక విశ్వకర్మలు రోడ్డున పడుతున్నారన్నారని గుర్తుచేశారు.ఇందులో ?ప్రభుత్వాల నిర్లక్ష్యం లేకపోలేదని,చేతి వృత్తులను ఆదరించి,ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు వాటిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు.?కనీసం ఉన్న ఉపాధిని కూడా దూరం చేసేలా పాలకులు వ్యవహరిస్తున్న తీరును చేతివృత్తిదారులు ఎంతమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని భాస్కరాచారి ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా?ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలను పక్కన పెట్టి,చేతివృత్తులను కాపాడేందుకు,విశ్వకర్మల కుటుంబాలకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు.ఏడాదిపాటు ప్రజలు బంగారు ఆభరణాల కొనుగోలుకు దూరంగా ఉండాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో స్వర్ణకార వృత్తి దారులలో తీవ్రమైన ప్రకంపనలు రేపుతోందని,దీనివల్ల ఉపాధిపై అభద్రత భావం రోజురోజుకు పెరగడంతోపాటు అమ్మకాలు తగ్గి అప్పుల భారం శిరోభారంగా మారుతోందన్నారు.స్వర్ణకార వృత్తిని నమ్ముకొని దేశ వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారి జీవన పరిస్థితిపైన ప్రభుత్వాలు పునఃపరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు.చేతి వృత్తిదారుల మనగుడ కోసం కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీతో కూడిన ప్రోత్సాహకాలు అందించి వారి ఉపాధికి భద్రత,ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.

# ఏజీపిగా ప్రముఖ న్యాయవాది నగేష్ కుమార్ నియామకం

## - శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు



మదనపల్లె (ప్రజా సీమ) : అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపి)గా అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ లీగల్ అడ్వైజర్ నగేష్ కుమార్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం టిడిపి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో అఫ్ శీను),ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూదిళ్ల సుధాకర్,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు మంగళ ప్రభాకర్,కోళ్లబైలు - 2 గ్రామ అధ్యక్షులు సీబీఎన్ రెడ్డిశేఖర్ నాయుడు,టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందూరి రాజేష్,పట్టణ ఉపాధ్యక్షులు తనకంటి మంజునాథ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగి,తెలుగుదేశం పార్టీకి న్యాయ సలహాదారుడిగా విశేష సేవలు అందిస్తున్న నగేష్ కుమార్ ఏజీపీగా నియమితులు కావడం శుభపరిణామన్నారు.సామాన్యులకు సత్వర న్యాయ సేవలు అందించడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.

# పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఆల్ పార్టీ నాయకులతో కీలక సమావేశం

## –ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై సమగ్ర చర్చ.



పీలేరు(ప్రజా సీమ):అన్నమయ్య జిల్లా పీలేరు మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు పీలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.వి.ఎస్. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించగా, మండల తాసిల్దార్, ఎన్నికల శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్వోలు (దీూలు), బీఎల్ఏలు (దీూలు) పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు, 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల విభజన, ప్రస్తుత ఓటర్ల జాబితా, క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ నివేదికలు, డబుల్ ఎంట్రీ ఓట్లు, జంబ్లింగ్ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు.సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓట్లు నమోదవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే సరిచేయడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.ఒక వార్డులో అసలు ఓటు ఉండి మరో వార్డులో లింక్ ఓటు నమోదు కావడం, ఒకే కుటుంబ సభ్యుల పేర్లు వేర్వేరు గ్రామాలు లేదా పోలింగ్ కేంద్రాల్లో ఉండడం, మరణించిన వ్యక్తుల పేర్లు ఇంకా జాబితాలో కొనసాగడం వంటి అంశాలను రాజకీయ పార్టీల నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది ఓటర్ల పేర్లు వేర్వేరు ప్రాంతాల్లో నమోదు కావడం వల్ల ఎన్నికల సమయంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి ఎం.వి.ఎస్. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా నిర్వహణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు అక్రమ, డబుల్ ఎంట్రీ ఓట్లను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించి, ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే ఎన్నికల శాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు.బీఎల్వోలు ఇంటింటి సర్వేను మరింత కచ్చితంగా నిర్వహించాలని, ప్రతి ఓటరు వివరాలను ధృవీకరించి మాత్రమే జాబితాలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను విభజించడం ద్వారా ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని నిర్ణయించారు.రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగగా, ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులకు అండగా నిలిచిన వెలుగు సంస్థ

## - సహాయక పరికరాలు అందించిన సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి






మదనపల్లె (ప్రజా సీమ) : సేవాభావమే పరమావధిగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులు (వృద్ధులకు) వెలుగు సంస్థ అండగా నిలిచింది.ఆశ్రమంలోని వృద్ధుల అవసరాలను గుర్తించి,వారికి నిత్య జీవితంలో ఉపయోగపడే పలు సహాయక పరికరాలను వెలుగు సంస్థ సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేశారు.ఆశ్రమ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు వృద్ధుల సౌకర్యార్థం కింద పేర్కొన్న వస్తువులను శనివారం ఆశ్రమ ప్రాంగణంలో అందజేశారు.?చేతి ఊత కర్రలు,?మూడు చక్రాల సైకిల్,వినికిడి యంత్రాలు,వాకర్ స్టాండ్లు అందజేసిన ?దాతలకు ఆనంద వృద్ధాశ్రమం అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.యస్.బాబు జనరల్ సెక్రటరీ కవితారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తమ ఆశ్రమ వాసులకు ఎంతో అవసరమైన ఈ పరికరాలను అందించిన వెలుగు సంస్థ జనరల్ ఉదయ్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు వృద్ధుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని,సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించడానికి ముందుకు రావాలని వారు కోరారు.

# మోడీ పన్నెండేండ్ల పాలన ఓ చికటి కాలం

## - కాక్రోచ్ జనతా పార్టీ నిదర్శనం
## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:మోడీ పన్నెండేండ్ల పాలన ఓ చికటి కాలం, ఓ శని కాలం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. భారత దేశం వ్యవసాయ ప్రధాన దేశమన్నారు. వ్యవసాయ రంగం కుదేలైందని, ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం విలయతాండవం చేస్తోందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లేక నిరుద్యోగులు నీరాశ, నిస్పృహలకు లోనవుతున్నారన్నారు. నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజల్, వంట గ్యాస్, ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వంపై అసంతృప్తి, అసమ్మతి తెలియజేసేందుకు సోషల్ మీడియా కాక్రోచ్ జనతా పార్టీకీ కేవలం ఐదు రోజుల్లో కోటి నలభై లక్షల మంది ఫాలోయర్లు వచ్చారన్నారు. మోడీ ప్రభుత్వంపై ఏ స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలన,మహిళల భద్రతే లక్ష్యం

## - అన్నమయ్య జిల్లా పోలీసుల వినూత్న ప్రచార హోరు






మదనపల్లె (ప్రజా సీమ) : సమాజంలో మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మత్తు పదార్థాలు లేని ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా పోలీసులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా సురక్షిత సమాజం – మనందరి బాధ్యత అనే నినాదంతో పోలీసులు ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు.ఈ మేరకు పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి గల్లీలోనూ ఆటోలకు ప్రత్యేక బ్యానర్లు కట్టి,లౌడ్ స్పీకర్ల ద్వారా నేరాల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు.ముఖ్యంగా నేటి యువతను పట్టి పీడిస్తున్న గంజాయి,డ్రగ్స్ వంటి అలవాట్ల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ యువతకు హితబోధ చేస్తున్నారు.గంజాయి వాడకం బ్రెయిన్‌ను దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలకు తీరని వేదన మిగిలిస్తుందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగామహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని,అధికారులు స్పష్టం చేస్తున్నారు.ఎక్కడైనా గంజాయి అమ్మకాలు,జూదం,కోడి పందాలు,క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసానిచ్చారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 112 (పోలీస్ హెల్ప్ లైన్),1930 (సైబర్ క్రైమ్),1972 (గంజాయి హెల్ప్ లైన్),1098 (చైల్డ్ హెల్ప్ లైన్) వంటి నంబర్లను సంప్రదించాలని సూచించారు.సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని కోరుతూ క్షేత్రస్థాయిలో సీఐలు,ఎస్ఐలు స్వయంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గిరిజన నాయకులు కిల్లా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



పీలేరు (ప్రజా సీమ):గిరిజన నాయకుడు, జర్నలిస్టు కిల్లా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం (ఏపీజీవైఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ, గిరిజనుల సమస్యల పరిష్కారానికి కిల్లా విజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ముఖ్యంగా గిరిజనుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు.ఏపీజీవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీజీవైఎస్ఎస్ లో జిల్లా అధ్యక్షులు గా ఉంటూ సమాజ సేవలో ముందుండే నాయకుడు విజయ్ అని అతనికీ ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. గిరిజన సమాజ అభివృద్ధికి కిల్లా విజయ్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.అలాగే గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి గొంతుకగా నిలుస్తున్న వ్యక్తి కిల్లా విజయ్ కుమార్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జంతుబలుల నిషేధ చట్టాల అమలుకు నోడల్ అధికారి

## -కడప జిల్లా ఎస్పీ నచకేత్ విశ్వనాథ్




కడప, మే 23 (ప్రజాసీమ): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచనలు మేరకు జిల్లాలో గోవధ జంతుబలుల నిషేధ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయనున్నట్లు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గోవధ మరియు జంతుబలుల నిషేధ చట్టం–1977 ప్రకారం గోవధ, జంతుబలులు నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. చట్టాలను అతిక్రమించిన వారు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.జంతువుల సంరక్షణ చట్టాల అమలు సమర్థవంతంగా జరగేందుకు ఇన్స్పెక్టర్ టి. రెడ్డెప్పను జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.జంతువుల అక్రమ రవాణా, అక్రమ వధలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన పక్షంలో ప్రత్యక్షంగా గానీ, ఫోన్ ద్వారా గానీ జిల్లా స్థాయి నోడల్ అధికారి ఇన్స్పెక్టర్ టి. రెడ్డెప్ప ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 9121100689కు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సూచించారు.ఫోటో :కడప జిల్లా ఎస్పీ నచ్చి కేత్ విశ్వనాథ్.

# సోమవారం నిత్య పూజ స్వామి హుండీ లెక్కింపు



సిద్ధవటం (ప్రజా సీమ) :కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం, లంకమల అభయారణ్యం లో వెలసియున్న శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీలను 25.05.2026 వ తేదీన సోమవారము ఉదయం 11:00 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించుటకు నిర్ణయించడమైనది. కావున భక్తాదులు సదరు హుండీ పరకామణి నందు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన అని ఆలయ చైర్మన్ మరియు ధర్మ కర్తల మండలి జంగిటి రాజేంద్రప్రసాద్ ఆలయ కార్యనిర్వహణాధికారి జి. కొండా రెడ్డి తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత దిశగా వేంపల్లె పంచాయతీ

**- టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి**

**- వినూత్న రీతిలో పారిశుధ్య కార్యక్రమం ప్రారంభం**

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ప్లాస్టిక్ రహిత పంచాయతీగా వేంపల్లె గ్రామ పంచాయతీని తీర్చిదిద్దేందుకు వినూత్న రీతిలో పారిశుధ్య కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ప్రారంభించారు. వేంపల్లె మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 200 మంది పారిశుధ్య కార్మికులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చేయడం, డ్రైనేజీ సమస్యలపై పరిష్కారం చూపుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రయోగాత్మకంగా వీటిని ప్రారంభించారన్నారు. పగటి పూట ట్రాఫిక్, జనాల రద్దీ వల్ల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు రాత్రి సమయంలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ మద్దతుతో ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్ లో ఇతర గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీ ల్లో అమలు



చేస్తామన్నారు. ప్లాస్టిక్ వాడకం ప్రధాన ఆటంకంగా తయారైందని, దీనిపై ప్రజల్లో అవగాహన రావాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల అనేక ఆవులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్ కోసం, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకునే అలవాటు చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులు, డిపిఓ, అధికారుల పర్యవేక్షణలో కార్మికులకు వార్డుల వారిగా పనులు కేటాయించినట్లు తెలిపారు. రాత్రి 9 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు చెత్తను సేకరించి 50 ట్రాక్టర్ ల ద్వారా తొలగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారులు వెంకట సుబ్బయ్య, ఎంపిడిఓ కుళాయమ్మ, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నగేష్ కుమార్

**- శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు,టిడిపి నాయకులు**




మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ లీగల్ అడ్వైజర్,సీనియర్ న్యాయవాది వెల్వలూరి నగేష్ కుమార్ ని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపి)గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ నగేష్ కుమార్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.కేసుల సత్వర పరిష్కారానికి ఆయన కృషి అమోఘమన్నారు.ఆయనను ఏజీపిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం నగేష్ కుమార్ మాట్లాడుతూ తనను ఏజీపీగా నియమించిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి,న్యాయవ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఏజీపీగా నియమితులైన నగేష్ కుమార్ కి పట్టణంలోని న్యాయవాదులు,టిడిపి నాయకులు,ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# రీవెరిఫికేషన్ లో పెరిగిన మార్కులు

**- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: పదోతరగతి పరీక్షల ఫలితాల అనంతరం రీవెరిఫికేషన్ లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థుల మార్కులు పెరిగినట్లు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. మహమ్మద్ షోహెబ్ 580 నుంచి 582, తులసిరామ్ 572-574, ధరణి రెడ్డి 565-567, ప్రణవ్ 556-558, భానుచంద్రరెడ్డి 520-521, మైత్రేయి 519-520, తనుశ్రీ 462-464, రేవంత్ రెడ్డి 447-450 వరకు మార్కులు పెరిగాయన్నారు. విద్యార్థుల నమ్మకంతో ఇది సాధ్యమైందని, రీవెరిఫికేషన్ లో మార్కులు పెరగడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



UPDATED MARKS (after reverification)

| | | |
|---|---|---|
| SHAIK BEPARI MOHAMMAD SHOAIB | POTHIREDDY THULASIR AM ROYAL | GAJJALA DHARANI REDDY |
| Marks : 582 | MARKS: 574 | MARKS: 567 |
| SAGALA PRANAV | KANDULA JASWANTH REDDY | KESAMMAGARI BHANU CHANDRA REDDY |
| MARKS: 558 | Marks:535 | Marks : 521 |
| PUTLURU MYTHREYI | DANAM REDDY THANU SREE | KANCHARLA REVANTH REDDY |
| Marks : 520 | Marks : 464 | Marks : 450 |

# ఒక ఉద్యోగం ఒక కుటుంబ గౌరవం

**-ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు యువత వెంటే ఉంటాం**

**-నియోజకవర్గంలో పరిశ్రమలతోనే నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత**

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**







రాజంపేట(ప్రజా సీమ):నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంతవరకు వారి వెంట నడుస్తామని వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ఇటీవల నిర్వహించిన "ఉద్యోగ భద్రత ప్రతి ఇంటికి" కార్యక్రమంలో భాగంగా మెగా జాబ్ మేళా నందు ఉద్యోగాలు పొందిన దాదాపు 405 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ చిన్న పరిశ్రమ కూడా నియోజకవర్గంలో లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందన్నారు.ఫలితంగా ఇక్కడి నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ దీని అధిగమించాలంటే కుటీర పరిశ్రమల ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి మండలం ప్రతి గ్రామంలో చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసిన స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.అంతేకాకుండా శ్రీ.సిటీ తిరుపతిలో టిసిఎల్ వంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి నిర్మాణం పూర్తి పూర్తయిందే ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు.అంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.అందులో భాగంగానే ఏపీ ఐఐసిసి,శ్రీ సిటీ,టిసిఎల్ సంస్థలతో సంప్రదింపులు జరిపామన్నారు.త్వరలోనే రాజంపేటలో మహిళల కోసం ప్రత్యేక జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళా ద్వారా కొన్ని అనుభవాలు తెలుసుకున్నామన్నారు.నిరుద్యోగులు ఎక్కువగా లోకల్ గానే ఉద్యోగ అవకాశాల కోసం కావాలని అడుగుతున్నారని,ఇది సాధ్యం కావాలంటే గ్రామాల్లో కుటీర పరిశ్రమల అవసరం ఉందన్నారు.నియోజకవర్గంలో ఒక పరిశ్రమ కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి ఒంటిమిట్ట పర్యటనలో ఒంటిమిట్ట కేంద్రంగా స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటుకు ఆదేశించారన్నారు.రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన మాధవరం చేనేత పరిశ్రమ ఆధారంగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కూడా సీఎం ఆదేశించారని తెలియజేశారు. ఇవన్నీ కొలిక్కి వస్తే ఈ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య రూపుమాపవుతుందని అందుకు తమ వంతు కృషి చేస్తున్నామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక టీమ్ ప్రత్యేకంగా పని చేస్తుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్,తెలుగు యువత నాయకులు చినేపల్లి హరీష్ కుమార్,భూత్ ఇన్చార్జ్ అంజిబాబు ఆచారి, విజన్- 2047 టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి సి సి రోడ్లు

**-ప్రతి ఊరికి రవాణా సౌకర్యం - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**







రాజంపేట(ప్రజా సీమ):గ్రామీణాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు రాజంపేట మండలం పులపత్తూరు గ్రామం నందు పర్యటిస్తూ వ్యయంతో నిర్మిస్తున్న నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి జగన్ మోహన్ రాజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పల్లె ప్రగతి,సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సిసి రోడ్ల నిర్మాణం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని,తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కుంటుపడ్డాయని జగన్ మోహన్ రాజు ఆరోపించారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక "పల్లె పండుగ" వంటి కార్యక్రమాల ద్వారా సి.సి రోడ్ల పనులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అనంతరం చమర్తి మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చూడాలని,గుత్తేదారుడికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంధం మల్లికార్జున రాజు,గ్రామ ప్రధాన కార్యదర్శి కార్తీక్ వర్మ,బూత్ కన్వీనర్ శివకుమార్ రాజు,టిడిపి సీనియర్ నాయకులు వెంకటరాజు,రాజగోపాల్ రాజు,చిన్నపరాజు,సుజయ్ కుమార్ రాజు శివప్రసాద్ రాజు,అబ్బయ్య రాజు, కనిరాజు,సురేష్ కుమార్,ఈశ్వరయ్య,సుబ్బ నరసయ్య,కుంభగిరి ఈశ్వరయ్య,టీడీపీ సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక ఆరోపణల నేపథ్యంలో అసెంబ్లీ విప్ పదవికి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

రైల్వే కోడూరు ( ప్రజా సీమ ).జనసేన పార్టీకి చెందిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో తన శాసనసభ విప్ పదవికి రాజీనామా చేశారు. శనివారం నాడు ఆయన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీధర్ తెలిపారని, తనపై వచ్చిన ఆరోపణలపై పవన్ కళ్యాణ్‌కు వివరణ ఇచ్చారని సమాచారం. ఈ ఆరోపణలపై పార్టీ ఇప్పటికే త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపింది.



# అమాంతంగా పెరిగిన కాంప్లెక్స్,యూరియా,డిఏపి ధరలు

**- రైతుల జీవితాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం**

**- కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి ఆగ్రహం**



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఎరువుల వాత పడడంపై రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ధరలను తగ్గించాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ నీలం రమేష్ సూచనల మేరకు రైతులకు మద్దతు తెలిపారు. కాంప్లెక్స్ ధరలను ఒక్కరోజులోనే రూ.300 నుండి రూ.450 వరకు పెంచడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి పెంచిన ఎరువులు ధరలను తగ్గించాలని కోరుతూ వాల్మీకిపురంలోని ఎరువుల దుకాణం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కాంప్లెక్స్ ధరలు పెరగడం మూలిగే నక్కమీద తాటి పండు పడ్డ చందంగా మారిందని ఆగ్రహం చెందారు. ఇక త్వరలోనే ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానునడంతో వరి,వేరుశనగ,అరటి, బొప్పాయి,వంగ, పచ్చిమిర్చి,ఆలు వంటి పంటలను రైతులు సాగుచేస్తారని చెప్పారు. ఈ పంటలకు కాంప్లెక్స్,డిఏపి, యూరియా తప్పనిసరిగా అవసరం ఉంటుందన్నారు. ఇలాంటి సమయంలో ధరలను తగ్గించాల్సింది పోయి,కాంప్లెక్స్ పైన భారీగా పెంచడం అన్యాయమని సింగం రామకృష్ణారెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పైన విమర్శలు చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కష్టకాలంలో రైతులను ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతులు కష్టాలు తొలగిపోతాయన్నారు. రైతుల బాగుంటేనే దేశం బాగుంటుందని వెల్లడించారు.

# రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులకు శ్రీకారం

**- 10లో 550,ఇంటరులో 900 మార్కులు సాధించిన వారికి అవకాశం**

**- దరఖాస్తులు చేసుకోవాలని రెడ్డి సంఘం నాయకుల పిలుపు**



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి నియోజకవర్గం రెడ్డి సంక్షేమ సంఘం పదో తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిట్ సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. శనివారం సాయంత్రం మదనపల్లి పట్టణం,శివనగర్ లోని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి నివాస గృహంలో ఆ సంఘం నాయకులు ప్రోత్సాహక బహుమతుల గురించి వివరాలు తెలియజేశారు. రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి కే.నాగభూషణం రెడ్డి,గౌరవ అధ్యక్షులు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిమ్మనపల్లి,రామసముద్రం,మదనపల్లి రూరల్ మండలం,మదనపల్లి పట్టణంలోని రెడ్డి కులానికి చెందిన విద్యార్థిని,విద్యార్థులు పదో తరగతిలో 550 మార్కులు సాధించిన పదిమందికి,ఇంటర్మీడియట్లో 900 మార్కులుపైన తెచ్చుకున్న పదిమందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులు కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు కదిరి రోడ్డులోని డైరీ డే ఐస్ క్రీమ్ పార్లర్ నందు లభిస్తాయని తెలిపారు. ఈ ఏడాదికి మదనపల్లి నియోజకవర్గం మాత్రమే ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని,వచ్చే ఏడాది అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రెడ్డి కులస్తుల విద్యార్థులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన వివరాలకు 9440729198,9440604629, 9966395289,9441152481 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి,దేవేంద్ర రెడ్డి,పి.రామ్మోహన్ రెడ్డి,పి.ప్రసాద్ రెడ్డి,జీవి శివారెడ్డి పాల్గొన్నారు.

# పారా క్వాట్ డైక్లోరైడ్ మందు తాత్కాలిక నిషేధం !



రైల్వే కోడూరు ( ప్రజా సీమ ); వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు రైతుల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ మరియు పారా క్వాట్ డైక్లోరైడ్ మందు వినియోగం వల్ల సంభవిస్తున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పారా క్వాట్ డైక్లోరైడ్ మందు విక్రయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాత్కాలికంగా 60 రోజుల పాటు నిషేధించడం జరిగిందని రైల్వే కోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి పి సందీప్ తెలియజేశారు ఇటీవలి కాలంలో పారా క్వాట్ డైక్లోరైడ్ మందును ఉపయోగించి ఆత్మహత్యలు జరుగుతున్న సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అయన తెలిపారు ఈ మేరకు మండల పరిధిలో ఉన్న డీలర్ల వద్ద నిల్వలో ఉన్న మొత్తం 804 లీటర్ల పారా క్వాట్ డైక్లోరైడ్ నిల్వలకు "స్టాప్ సేల్" నోటీసులు జారీ చేయబడినవని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ మందు విక్రయాలు పూర్తిగా నిషేధించబడిందన్నారు .అన్ని ఎరువులు, పురుగుమందుల డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, పారా క్వాట్ డైక్లోరైడ్ విక్రయాలు నిర్వహించినట్లు గుర్తించిన యెడల సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అలాంటి ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తామని .రైతు సోదరులు కూడా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించి, ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులు మరియు సిఫారసు చేసిన మందులను మాత్రమే వినియోగించవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారి ఒక మీడియా ప్రకటనలో తెలియజేశారు.

# నియోజకవర్గంలో 10 క్లస్టర్లలో "మహానాడు" నిర్వహణ

**–ఆన్లైన్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం .....**

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**







రాజంపేట (ప్రజా సీమ):రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని 10 క్లస్టర్ల పరిధిలో నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు/క్లస్టర్ ఇన్చార్జ్ లు/యూనిట్ ఇన్చార్జ్ లు/గ్రామ అధ్యక్షులు/బూత్ కన్వీనర్లతో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో జగన్ మోహన్ రాజు మహానాడు నిర్వహణపై పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించడంతో,నియోజకవర్గంలో 10 క్లస్టర్లలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నము జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, పట్టణ అధ్యక్షులు,అన్ని మండలాల అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జు,యూనిట్ ఇన్చార్జు, గ్రామ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దుదాం

**- ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో అందరూ భాగస్వాములు కావాలి**

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపు**





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె పట్టణాన్ని శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మదనపల్లి పట్టణంలోని అనిబిసెంట్ కూడలి నుంచి బెంగళూరు రోడ్డు బస్ స్టాండ్ వరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి కలెక్టర్,జేసి స్వయంగా చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే నాలుగు వారాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు చెప్పారు. విజిబుల్ క్లీన్లీనెస్ లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని,మున్సిపల్ సిబ్బంది,జిల్లా యంత్రాంగం,ప్రజలందరి భాగస్వామ్యంతో పరిశుభ్రమైన పట్టణంగా మదనపల్లిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. సోర్స్ సెగ్రిగేషన్,రేడియల్ స్పాట్స్ క్లీనింగ్,చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ఉదయం చేసే పని కాదని,శాశ్వతంగా పరిశుభ్రతను కొనసాగించే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు,రోజువారీ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించే షాపులు,హోటళ్లు,గృహ యజమానులకు ముందుగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తామని తెలిపారు. అయినప్పటికీ మార్పు రాకపోతే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడం,అవసరమైతే షాపులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలులో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్,ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. ప్రజలందరూ సహకరిస్తే మదనపల్లిని ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దగలమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ఆపరేషన్ క్లీన్ స్వీప్"ను డ్రైవ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి వారంలో ప్రజలకు అవగాహన కల్పించడం,పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం,నిబంధనలు ఉల్లంఘించే షాపులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. మదనపల్లి పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,మున్సిపల్ శాఖ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్ మస్తాన్ వల్లి దర్గా ఉరుసులో ఆకట్టుకున్న కవిసమ్మేళనం

**- ప్రవక్త బోధనలను వివరించిన డాక్టర్ ఎస్.కే బాషా**



మదనపల్లె (ప్రజా సీమ) : వాల్మీకిపురంలో ప్రసిద్ధిగాంచిన హజరత్ పీర్ మస్తాన్ వల్లి దర్గా ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కవి సమ్మేళనం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా కవులు,కళాకారులు పెద్దఎత్తున హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు.??ఈ కవి సమ్మేళనంలో మదనపల్లెకు చెందిన ప్రముఖ కవి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన తన అద్భుతమైన కవితా శైలితో భక్తుల,ప్రజల హృదయాలను చురగొన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు,సమాజంలో శాంతి,కరుణను పెంపొందించేలా ప్రవక్త జీవిత విశేషాలను కవిత రూపంలో వివరించారు. పవిత్ర ఖురాన్ గ్రంథంలోని మానవతా విలువలను,ఇస్లాం మతం చాటిచెప్పే సోదర భావాన్ని వివరిస్తూ ఆయన వినిపించిన కవితలు ఆలోచింపజేశాయి. సమాజాన్ని చైతన్యపరిచేలా,మత సామరస్యాన్ని పెంపొందించేలా సాగిన ఆయన కవిత్వానికి పలువురి ప్రశంసలు లభించాయి. భక్తితో పాటు సామాజిక బాధ్యతను,మానవత్వాన్ని గుర్తుచేసే ఇలాంటి కవి సమ్మేళనాలు సమాజానికి ఎంతో అవరమని ఎస్.కె బాషా పేర్కొన్నారు.

# ఆరోగ్యం



## ఎండాకాలంలో కూల్ వాటర్ తాగితే చనిపోతారా?

### వైద్యులు ఏం చెప్పారంటే?

మనిషికి నీరు అనేది చాలా ముఖ్యం. అన్నం తినకుండా అయినా మనిషి జీవించగలడేమో కానీ, నీరు తాగకుండా మాత్రం జీవించలేడు. సరైన సమయానికి, సరైన మొత్తంలో నీరు తాగితేనే మనం ఆరోగ్యంగా ఉండగలం. నీరు తాగడంలో ప్రతి వ్యక్తికి ఒక్కో రకమైన విధానం ఉంటుంది. కొంతమంది గోరువెచ్చని నీరు తాగుతారు, మరికొందరు వేడి నీరు తాగడం ఇష్టపడతారు, ఇంకొంతమంది ఐస్ నీరు తీసుకోవడం ఉత్తమంగా భావిస్తారు. అయితే చల్లటి నీరు తాగడం వలన మనిషి చనిపోతాడని పలు కథనాలు వినపడుతున్నాయి. వారు చల్లటి నీరు శరీరానికి హానికరం అని పేర్కొంటున్నారు. ఇంతకీ చల్లటి నీరు తాగడం అనేది నిజంగా హానికరమా? చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయనేది ఇక్కడ తెలుసుకుందాం. చల్లటి నీరు తాగడం వలన ఎలాంటి సమస్యలు వస్తాయి? వైద్యుల ప్రకారం, కొన్ని సందర్భాల్లో చల్లటి నీరు తాగడం వలన కొన్ని సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే చల్లటి నీరు తాగడం వల్ల ఒక వ్యక్తి చనిపోవడం అనేది చాలా తక్కువ, అరుదైన సందర్భాల్లో జరుగుతుందని పేర్కొన్నారు. చల్లటి నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది, ఇది అల్పోష్ణస్థితి మరియు షాక్‌ను కలిగించే అవకాశం ఉంటుంది. అందుకే గుండె జబ్బులతో బాధపడే వ్యక్తులకు చల్లటి నీరు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే, చల్లటి నీరు తాగడం వలన కడుపులో అసౌకర్యం, వాంతులు లేదా జీర్ణశయ సంబంధిత సమస్యలు కూడా ఏర్పడతాయని వారు పేర్కొంటున్నారు.

ఇతర వైద్యులు కూడా గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు లేదా, కొద్దిగా చల్లటి నీరే తాగాలని సూచిస్తున్నారు. శారీరక శ్రమ చేసిన తరువాత చల్లటి నీరు తాగడం అనేది అత్యంత ప్రమాదకరమని, దానిని కచ్చితంగా మానేయాలని సూచిస్తున్నారు. చల్లటి నీరు తాగిన తర్వాత, మీకు అసౌకర్యం లేదా ఛాతిలో నొప్పి ఉన్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## చికెన్ కందిపప్పు






మీరు ఇప్పటి వరకు ఎన్నో రకాల పప్పులు తిని ఉంటారు. అలాగే ఎన్నో రకాల చికెన్ వంటకాలు కూడా తిని ఉంటారు. చికెన్, పప్పు అంటే ఇష్టం ఉందని తెలుగు వాడు ఉండడంటే నమ్మశక్యం కాదు. కానీ మీరెప్పుడైనా చికెన్ పప్పు తిన్నారా? మన పూర్వీకులు గతంలో దీనిని ఎక్కువగా చేసుకుని తినేవారట. దీనిని చేసుకోవడం చాలా సులభం. రుచి మాత్రం మీరు ఊహించినదానికంటే అద్భుతంగా ఉంటుంది. ఈ చికెన్ పప్పును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**చికెన్ పప్పు తయారీకి కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు కందిపప్పు అరకిలో చికెన్ అర టీస్పూన్ ఆవాలు అరటీస్పూన్ జీలకర్ర రెండు ఉల్లిపాయలు ఒక పెద్ద టమాటో 50%ఎశ్రీ% నూనె మూడు పచ్చిమిర్చి కరివేపాకు ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ రెండు టీస్పూన్ల కారం రుచికి సరిపడా ఉప్పు అర టీస్పూన్ పసుపు ఒక టీస్పూన్ ధనియాల పొడి అర టీస్పూన్ జీలకర్ర పొడి పావు టీస్పూన్ గరం మసాలా కొత్తిమీర ఒక కప్పు నీరు చికెన్ పప్పు తయారీ విధానం ముందుగా ఒక పాన్ తీసుకొని అందులో 50%ఎశ్రీ% నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ ఆవాలు వేసుకోవాలి. అవి చిటపటా అవుతుండగా సన్నగా తురుముకున్న ఉల్లియాపాయ ముక్కలను వేసుకోవాలి. వాటితో పాటు చీల్చి పెట్టుకున్న మూడు పచ్చిమిర్చి, కొన్ని కరివేపాకులు వేసుకొని వాటిని బాగా వేయించుకోవాలి. ఆ తరువాత అందులో ఒక టీస్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయేవరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అరకిలో చికెన్ వేసుకొని ఆ చికెన్ నీళు వదిలేసేంత వరకు కలుపుకోవాలి. చికెన్ కొంచెం ఉడికిన తరువాత సన్నగా కట్ చేసుకున్న టమాటోలు, రెండు టీస్పూన్ల కారం, రుచికి సరిపడా ఉప్పు, ఒక టీస్పూన్ ధనియాల పొడి, అర టీస్పూన్ జీలకర్ర పొడి, పావు టీస్పూన్ గరం మసాలా వేసుకోవాలి. ఆ తరువాత ఆ మసాలా మొత్తం చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఇలా కలుపుకున్న తరువాత చికెన్‌లోని నూనె పైకి తెర్లిన తరువాత అందులో ముందుగా ఉడకపెట్టుకున్న కందిపప్పు వేసుకోవాలి. అలాగే ఒక కప్పు నీరు కూడా వేసుకోవాలి. మొత్తం ఓసారి కలుపుకోవాలి. అనంతరం వాటిని ఒక పది నిమిషాల పాటు ఉడికించుకొని అందులో కొత్తిమీర చల్లుకుని దించుకుంటే ఎంతో రుచికరమైన టేస్టీ, టేస్టీ చికెన్ పప్పు సిద్ధమైనట్లే. దీని రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి తింటే జీవితంలో మళ్ళీ పప్పు జోలికి వెళ్ళరు.

## వాలంటైన్స్ డే స్పెషల్ రెసిపి.. రెడ్ వెల్వెట్ కప్ కేకు



ప్రపంచంలోని చాలా దేశాల్లో ఫిబ్రవరి 14ని వాలంటైన్స్ డేగా జరుపుకుంటారు. వాలంటైన్స్‌డే రోజున మీ ప్రియమైన వారికి ప్రత్యేకంగా ఏదైనా తినిపించాలనుకుంటే రెడ్ వెల్వెట్ కేక్ బెస్ట్ ఆప్షన్. రెడ్ వెల్వెట్ కప్‌కేక్ అనేది ఒక ప్రసిద్ధ డెజర్ట్,ఇది దాని ప్రత్యేకమైన ఎరుపు రంగు, రుచికి ప్రసిద్ధి చెందింది. తరచుగా వేడుకలు,ప్రత్యేక సందర్భాలలో తయారు చేయబడతాయి.రెడ్ వెల్వెట్ కప్‌కేక్‌లు రుచికరమైనవి మాత్రమే కాకుండా వాటిలో కొన్ని పోషక విలువలు కూడా ఉన్నాయి. వాలంటైన్స్ డే స్పెషల్‌గా ఎగ్‌లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకుని ఇంట్లోనే ఈజీగా ఎలా తయారు చేసుకోవచ్చో ఇక్కడ చూడండి.

ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీకి కావాల్సిన పదార్థాలు -పచ్చిపాలు- 120 -వెనిగర్- 1.5 టేబుల్ స్పూన్ -మైదా పిండి-160 గ్రాములు -కోకో పౌడర్-1 టేబుల్ స్పూన్ -బేకింగ్ సోడా-1/2 టేబుల్ స్పూన్ -బేకింగ్ పౌడర్-1/2 టేబుల్ స్పూన్ -రిఫైన్డ్ ఆయిల్-120 ఎంఎల్-పెరుగు-60 గ్రాములు -చక్కెర-150 గ్రాములు -రెడ్ జెల్ ఫుడ్ కలర్-1 టేబుల్ స్పూన్ -వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్-1.5 టేబుల్ స్పూన్ -అన్ సాల్టెడ్ బటర్-115 గ్రాములు -పంచదార పౌడర్-240 గ్రాములు -క్రీమ్ చీజ్-225 గ్రాములు -వెన్నిలా ఎసెన్స్-కొంచెం -ఉప్పు-రుచికి తగినంత ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు తయరీ విధానం -ముందుగా పచ్చిపాలలో వెనిగర్ వేసి కలిపి 10 నిమిషాలు పక్కనపెట్టుకోండి. -తర్వాత ఒక బౌల్ మీద జాలి పెట్టి అందులో మైదా పిండి, కోకో పౌడర్, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా జల్లించి పక్కనపెట్టుకోవాలి. -తర్వాత మరో బౌల్ లో చిక్కనిపెరుగు, వెనిగర్ కలిపి ఉంచిన పాల మిశ్రమాన్ని, రిఫైన్డ్ ఆయిల్, చక్కెర, రెడ్ జెల్ ఫుడ్ కలర్, వెన్నిలా ఎక్స్ ట్రాక్ట్ వేసి కలపండి. చక్కెర పూర్తిగా కరిగేదాకా బీట్ చేయాలి. -ఇప్పుడు ముందుగా జల్లించి పక్కనపెట్టుకున్న పిండిని మూడు భాగాలుగా విభజించి అందులో ఒక భాగాన్ని ఇందులో వేసి బాగా కలపండి. -ఇప్పుడు కప్‌కేక్ లైనర్ ట్రే తీసుకొని 12 కప్ మఫిన్ టిన్ ను లైన్ చేయండి. -ఇప్పుడు కప్ కేకు లైనర్స్ లో రెడీ చేసిన పిండిని పూర్తిగా కాకుండా సగం సగం వరకు నింపండి. -తర్వాత ఓ టూత్ పిక్ తీసుకొని ఆ పిండిని కొంచెం కలబెట్టి తిప్పండి చాలు. -ఇప్పుడు ఓవెన్ లో ఈ ట్రేని ఉంచి 170 డిగ్రీల దగ్గర 20 నిమిషాల వరకు బేక్ చేసి తర్వాత బయటకు తీసి ఓ టూత్ పిక్ తో చెక్ చేయండి. పర్ఫెక్ట్ గా వస్తే ఈ ట్రేని బయటకు తీసి చల్లారనివ్వండి. -తర్వాత అన్ సాల్టెడ్ బటర్ లో పంచదార పొడి వేసి బాగా బీట్ చేసిన తర్వాత ఇందులోనే క్రీమ్ చీజ్ వేసి బీట్ చేయండి. ఇందులోనే కొంచెం వెన్నిలా ఎసెన్స్ కూడా వేసి బాగా బీట్ చేసి అరగంట పాటు దీన్ని ఫ్రిడ్జ్ లో పెట్టుకోండి. -తర్వాత చల్లారిన కప్ కేకుని ట్రే నుంచి బయటకు తీసి కేకు మీద ఫిడ్జ్ లో ఉంచి మిశ్రమంతో మీకు నచ్చిన విధంగా డెకరేట్ చేసుకోండి. అంతే ఎగ్ లెస్ రెడ్ వెల్వెట్ కప్ కేకు రెడీ.

## చికెన్ రోస్ట్



మీకు నాన్ వెజ్ ఇష్టమైతే, చికెన్‌తో కొత్త వంటకాలను ప్రయత్నించడం ఇష్టం ఉంటే, ఈ అస్సామీ స్టైల్ రోస్టెడ్ చికెన్ రెసిపీ మీరు తప్పకుండా ట్రై చేయాలి. సాధారణ చికెన్ ఫ్రైతో పోలిస్తే ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే చేసుకోవడం కూడా అత్యంత సులభం. కేవలం సాధారణమైన పద్ధతిలో చేసుకునే ఈ వంట ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రోస్టెడ్ చికెన్ రెసిపీకి కావాల్సిన పదార్థాలు చికెన్ - 500 గ్రాములు ఉప్పు - రుచికి సరిపడా పసుపు - 1స్పూను, కారం - 1 స్పూను, జీలకర్ర పొడి - 1 స్పూను, మిరియాల పొడి - 1 స్పూను, నిమ్మరసం - 3 స్పూను, నల్ల నువ్వులు -ా కప్పు నూనె - 4 స్పూను, వెల్లుల్లి పేస్ట్ - 1 స్పూను, అల్లం పేస్ట్ - 2 స్పూను, ఉల్లిపాయ ముక్కలు - అరకప్పు

రోస్టెడ్ చికెన్ తయారీ విధానం ముందుగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఒక గిన్నెలో ఉంచాలి. అందులో ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, మిరియాల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని 20 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఆ తరువాత, ఒక పాన్ వేడి చేసి అందులో నల్ల నువ్వులను వేసి 1 నిమిషం వేయించాలి. వేయించిన నువ్వులు చల్లార్చి, మిక్సీ జార్‌లో వేసి నూనె, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి గ్రైండ్ చేసి పేస్ట్ గా చేసుకోవాలి. ఇప్పుడు ఈ పేస్టును పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మెరినేట్ చేసిన చికెన్ నుంచి అదనపు నీటిని తీసి, ఇంతకు ముందు చేసుకున్న పేస్ట్‌ను చికెన్‌లో బాగా కలపాలి. తర్వాత, మరో 30 నిమిషాలు మెరినేట్ చేయాలి. ఈ మధ్యలో, మీ మైక్రోవేవ్ ఓవెన్‌ను 180 డిగ్రీలకు ప్రీహీట్ చేయండి. ప్రీహీట్ చేసిన ఓవెన్‌లో ట్రేలో చికెన్ ముక్కలను పెట్టి 30 నిమిషాలు ఉడికించాలి. 30 నిమిషాలు ఉడికాక.. చికెన్‌ను ఓవెన్ నుంచి తీసి వెంటనే నెయ్యి లేదా వెన్నతో పూయండి. అంతే రుచికరమైన అస్సామీ రోస్టెడ్ చికెన్ రెడీ.

## చుక్క ఆయిల్ అక్కర్లేదు..ఈ మంగళూరు రెసిపి జీవితంలో ఒక్కసారైనా తిని తీరాల్సిందే



కరోనా తర్వాత నుంచి అందరిలోనూ ఆరోగ్యం పట్ల శ్రద్ద విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో ఆయిల్ ఫుడ్ ని తగ్గించి ఆరోగ్యంగా ఉండే ఫుడ్ వైపు చాలామంది మొగ్గుచూపుతున్నారు. సాక్షాత్తూ మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఆయిల్ వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. అయితే చుక్క ఆయిల్ లేకుండా చేసే రెసిపిలు చాలానే ఉన్నాయి. అలాంటి వాటిల్లో నీరు దోశ ఒకటి. మంగళూరులో నీరు దోసె చాలా ఫేమస్. కర్ణాటకలో ఏ మూలకు వెళ్లిన అక్కడి రెస్టారెంట్లలో మంగళూరు స్పెషల్ నీర్ దోశ దొరుకుతుంది. దీనిని మీ ఇంట్లో కూడా ఫర్ఫెక్ట్ గా చేసుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. మంగళూరు స్పెషల్ నీరు దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

నీరు దోశ తయారీకి కావాల్సిన పదార్థాలు -ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యం -పచ్చి కొబ్బరి -ఉప్పు నీరు దోశ తయారీ విధానం - ముందుగా 1 కప్పు ఇడ్లీ బియ్యం లేదా రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి నీళ్లలో వేసి కనీసం 6 గంటలు నానబెట్టండి. -తర్వాత నానిన బియ్యాన్ని కూడా రెండు సార్లు కడిగి తర్వాత దానిని మిక్సీ గిన్నెలో వేసి అందులోనే కొన్ని నీళ్లు, కొన్ని పచ్చి కొబ్బరిముక్కలు వేసి మెత్తటి పేస్ట్ లా చేసుకోవాలి.

- తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి అవసరమనుకుంటే ఇంకొంచెం నీళ్లు కూడా పోసి బాగా పలుచగా పిండి కలుపుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద ధోశ పెనం పెట్టి ఉల్లిపాయతో రుద్ది రవ్వ దోశ ఎలా వేసుకుంటామో ఆ విధంగా వేసుకోండి. అంతే నారూోశ రెడీ. -ఈ నీరు దోశని చికెన్ లేదా మటన్ కుర్మాతో గానీ లేదా మీకు నచ్చిన చట్నీతో తింటే టేస్ట్ యమా రుచిగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## ఓటీటీలోకి ధనుష్ కర.. స్ట్రీమింగ్ ఎప్పుడు? ఎక్కడంటే?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తుంటారు. ధనుష్ క్రేజీ బ్యూటీ మమితా బైజు జంటగా నటించిన తాజా చిత్రం 'కర'. ఏప్రిల్ 30న థియేటర్లలో విడుదలైన ఈ సైకలాజికల్ యాక్షన్ డ్రామా మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ రిలీజ్ డేట్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇంట్లోనే కూర్చుని ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ఎప్పుడు చూడొచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

గత కొన్ని రోజులుగా 'కర' సినిమా ఓటీటీ రిలీజ్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపించాయి. వాటన్నింటికీ తెరదించుతూ నెట్‌ఫ్లిక్స్ క్లారిటీ ఇచ్చేసింది. ఈ నెల 28వ తేదీ (మే 28) నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

ఇక కేవలం తమిళంలోనే కాకుండా తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులోకి రాబోతోంది. కాబట్టి అన్ని భాషల ప్రేక్షకులకు ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఈ సినిమా కథ 1990ల కాలంలో సాగుతుంది. ఇందులో 'కర స్వామి' (ధనుష్) ఒక పల్లెటూరి దొంగ. తండ్రి కోదండం (కేఎస్ రవికుమార్)తో గొడవపడి ఇల్లు వదిలి వచ్చేస్తాడు. ఇక సొంతంగా ఒక హోటల్ పెట్టుకోవాలనేది కర ఆశ. కానీ బ్యాంకులు అతడికి లోన్ ఇవ్వవు. అదే సమయంలో ఊరిలో ఉన్న తన తండ్రి మరణిస్తాడు.

తన తండ్రి చావుకు, ఊరిలోని రైతుల కష్టాలకు బ్యాంక్ వ్యవహార శైలే కారణమని కర తెలుసుకుంటాడు. బ్యాంకుపై పగ పెంచుకున్న కర.. అదే బ్యాంకు శాఖల్లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతుంటాడు. మరి కర చేసిన ఈ బ్యాంకు దొంగతనాలను డీఎస్పీ భరతన్ (సూరజ్ వెంజరమూడు) ఎలా అడ్డుకున్నాడు? ఈ కథలోకి బ్యాంకు మేనేజర్ ముత్తు సెల్వన్ (జయరామ్) ఎలా వచ్చాడు? అసలు కర బ్యాంకుల ఆట ఎలా కట్టించాడు? అనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

బాక్సాఫీస్ టాక్ ఎలా ఉందంటే?: 'పోర్ తొళిల్' వంటి సూపర్ హిట్ థ్రిల్లర్‌ను అందించిన దర్శకుడు విఘ్నేష్ రాజా ఈ సినిమాను తెరకెక్కించారు. భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వచ్చింది. అందువల్ల బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో కలెక్షన్లు రాబట్టలేకపోయింది. కానీ థ్రిల్లర్ సినిమాలకు ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తుంది కాబట్టి, నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాకు మంచి ఆదరణ దక్కే అవకాశం ఉంది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, ధనుష్ నటన మరియు విఘ్నేష్ రాజా టేకింగ్ కోసం ఈ సినిమాను ఒకసారి తప్పకుండా చూడొచ్చు. ఇక ముఖ్యంగా యాక్షన్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే వారికి 'కర' మంచి ఛాయిస్ అవుతుంది. మరి లేట్ చేయకుండా ఈ మే 28న నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాను చుసేందుకు రెడీ అవ్వండి.






## ఒక్క లుక్‌తోనే అలజడి.. తెల్లచీరలో వైష్ణవి గ్లామర్ వైరల్

'బేబీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన మన తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య, ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. మల్లెపూవు లాంటి తెల్లటి చీరలో వైష్ణవి దేవకన్యలా కనిపిస్తోంది. కేవలం హార్ట్ ఎమోజీలతో ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఈ ట్రెడిషనల్ లుక్‌లో వైష్ణవి అందం చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. వైష్ణవి కట్టుకున్న ఈ అందమైన వైట్ కలర్ కాస్ట్యూమ్‌ను 'అనూష రెడ్డి కోట్యూర్' ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దానికి తగ్గట్టుగా 'ది జ్యువెలరీ గ్యాలరీ' అందించిన చోకర్ నెక్లెస్, గాజులు ఆమెకు మరింత రాయల్ లుక్‌ను తీసకువచ్చాయి. ఇక సెలబ్రిటీ స్టైలిస్టు సంధ్య, షెఫాలి, పల్లవి కలిసి వైష్ణవిని ఎంతో పద్ధతిగా, అందంగా ముస్తాబు చేశారు. ఫోటోగ్రాఫర్ సుజనా తన కెమెరాతో ఈ అందాన్ని అద్భుతంగా బంధించారు.

యూట్యూబ్‌లో 'సాఫ్ట్‌వేర్ డెవలపర్' వంటి షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన వైష్ణవి, ఆ తర్వాత 'అల వైకుంఠపురములో' వంటి పెద్ద సినిమాల్లో చిన్న క్యారెక్టర్స్ చేసింది. కానీ, 'బేబీ' సినిమా ఆమె తలరాతను మార్చేసింది. ఇక గతేడాది సిద్ధు జొన్నలగడ్డతో కలిసి 'జాక్' సినిమాలో నటించి అలరించిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్లలో ఒకరిగా మారిపోయింది. ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో కలిసి వైష్ణవి నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'ఎపిక్'. ఆదిత్య హాసన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇక ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచింది. ఇక ఈ సినిమాలో వైష్ణవి 'కడలి' అనే ఒక బోల్డ్ అండ్ ఇండిపెండెంట్ అమ్మాయి పాత్రలో నటిస్తోంది. 'కడలి' క్యారెక్టర్ గురించి వైష్ణవి మాట్లాడుతూ.. కథ వినగానే తనకు బాగా నచ్చేసిందని చెప్పింది. ఇక తన ఎమోషన్స్ ఏంటో, తన నిర్ణయాలు ఏంటో స్పష్టత ఉన్న ఒక ప్రాక్టికల్ అమ్మాయి పాత్ర ఇదని, ఈ తరం అమ్మాయిలందరికీ ఈ క్యారెక్టర్ బాగా కనెక్ట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేసింది. ఇక షూటింగ్ అంతా ఒక ఫ్రెండ్లీ వాతావరణంలో జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేస్తూ వైష్ణవి చైతన్య దూసుకుపోతోంది. ఇక అటు వైట్ శారీ ఫోటోలతో కుర్రకారు మనసులు దోచుకుంటూనే, ఇటు 'ఎపిక్' సినిమాతో థియేటర్లలో అలరించడానికి సిద్ధమవుతోంది. మన తెలుగు అమ్మాయి ఇలాంటి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

## పొగుడుతూనే.. ఇచ్చిపడేసిన చిన్నారి పెళ్లి కూతురు!

చిన్నారి పెళ్లికూతురు సీరియల్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అవికా గోర్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి సినిమా కంటే.. తనపై వచ్చిన ఓ షాకింగ్ రూమర్ గురించి చేసిన కామెంట్స్ తో సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి వచ్చారు. తనపై వచ్చిన గాసిప్ ను తిట్టకుండా.. దాన్ని రాసిన వాళ్ల క్రియేటివిటీని మెచ్చుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

అవికా నటించిన అగ్లీ స్టోరీ మూవీ రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నందు హీరోగా నటించిన ఆ చిత్రానికి ప్రణవ్ స్వరూప్ దర్శకత్వం వహించాడు. ఆ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా అవికా తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. ముఖ్యంగా తాను 18 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తనపై వచ్చిన ఒక రూమర్ గురించి చెప్పిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.



18 ఇయర్స్ వయసులో తనకు 32 ఏళ్ల యాక్టర్ తో ఏకంగా అఫైర్ ఉందని రాశారని గుర్తు చేసుకున్నారు. 'అంతేకాదు.. మేమిద్దరం సీక్రెట్ గా పెళ్లి చేసుకుని బిడ్డను కూడా కన్నామని చెప్పారు. ఆ బిడ్డను అందరికీ దాచిపెట్టారని కథ కూడా యాడ్ చేశారు ' అంటూ నవ్వుతూ తెలిపారు. ఆ రూమర్ చదివినప్పుడు తాను షాక్ అయ్యానని.. కానీ అదే సమయంలో క్రియేటివ్ గా మాత్రం అనిపించిందని తెలిపారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. "ఆ నటుడితో నేను ఎప్పుడు లవ్ లో పడ్డానో నాకే తెలియదు. మేమిద్దరం కలిసి పని చేశాం అంతే. కానీ వాళ్లు మాత్రం పూర్తి లవ్ స్టోరీ తయారు చేశారు. పైగా బిడ్డను కూడా యాడ్ చేశారు. అసలు ఏ లెవెల్‌లో ఆలోచించారో అర్థం కాలేదు. అలా రాసేవాళ్లు సినిమాలకు కథలు రాస్తే బాగుంటుంది" అంటూ సరదాగా వ్యాఖ్యానించింది. సాధారణంగా హీరోయిన్లు రూమర్స్ పై అసహనం వ్యక్తం చేస్తుంటారు. కానీ అవికా మాత్రం పొగుడుతూనే ఇచ్చి పడేసినట్లు అర్థమవుతోంది.

ఇక వ్యక్తిగత జీవితంపై కూడా అవికా కొన్ని విషయాలు వెల్లడించింది. ప్రస్తుతం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ లో ఉంటోందని తెలిపారు. తన భర్త అక్కడ ప్రముఖ ట్రావెల్ కంపెనీలో ఉన్నత పదవిలో పనిచేస్తున్నారని చెప్పిన అవికా.. కెరీర్ దృష్ట్యా బ్యాంకాక్ లో ఉండటం మంచిదని భావించి.. ఇండియా వదిలి అక్కడికి షిఫ్ట్ అయినట్లు వివరించారు. ఇప్పటికే బ్యాంకాక్‌లో ఓ ఇల్లు కూడా కొనుగోలు చేశామని, ప్రస్తుతం ఇంటీరియర్ పనులు జరుగుతున్నాయని.. అందుకే తాత్కాలికంగా ఓ అపార్ట్మెంట్ లో ఉంటున్నామని చెప్పారు.


Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma